Downloaded From Parikshafal.com

**01T & 02T**

Total No. of Printed Pages : 8

| Question Booklet Sl. No. |
|---|
| 1575967 |

# TELUGU
## (First Language)

సమయం : 3 గంటలు 15 నిమిషాలు | గరిష్ఠ మార్కులు : 100

సూచనలు :

1) ప్రశ్న పత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2) ప్రశ్న పత్రము చదువుకోవడానికి **15** ని.లు, జవాబులు రాయడానికి **3** గం||లు సమయం ఉంటుంది.
3) ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4) సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.

## విభాగము – I

**I. అవగాహన – ప్రతిస్పందన.** **(32 మార్కులు)**

**1) ఈ కింది పరిచిత పద్యాలను చదివి, ఒకదానికి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(8 మార్కులు)**

నీక వగచి వగచి నిర్భిన్న హృదయులై
విగతచక్షులైరి వినవె ? వార ;
లరిగి యింక నైన నమ్మునివళ్ల యు
దుగ్రశోక వహ్ని నార్ప వయ్య!

ప్రశ్నలు :

అ) ఈ పద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు ?

ఆ) ఎవరు అంధులయ్యారు ?

ఇ) దేనిని కౌశికుడు చల్లార్చాలి ?

ఈ) పద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

(లేదా)



Downloaded From Parikshafal.com

**_Downloaded From Parikshafal.com_**

భూమిలోనబుట్టు భూసారమెల్లను
తనువులోన బుట్టు తత్త్వమెల్ల
శ్రమలోన బుట్టు సర్వంబు తానేను
విశ్వదాభిరామ వినుర వేమ !

ప్రశ్నలు :

ఉ) భూసారం ఎక్కడ పుడుతుంది ?

ఊ) తనువులో పుట్టేది ఏమిటి ?

ఋ) సర్వ సంపదలు దేని నుండి వస్తాయి ?

ౠ) పద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

2) **కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(8 మార్కులు)**

సాహిత్యానికి సంబంధించి కూడా నాలో బాల్యంలోనే బీజాలు పడ్డాయి. మిషనరీ స్కూల్లో ఆరో తరగతో, ఏడో తరగతో చదువుకుంటున్న రోజులు. మా యింటి దగ్గరే ఉండే ప్రకాశరావు, అప్పారావు అనే బాల్య మిత్రులు పిల్లల కోసం నెలనెలా ఒక చేతివ్రాత పత్రిక తీసుకు వద్దాం అన్నారు. చందమామ, బాల, పాపాయి అనే పత్రికలు చదివి అందులోలాంటి రచనలు అటూయిటూ మార్చి కొత్తది తయారుచేసే పని ప్రకాశరావుదీ, నాదీ.

ప్రశ్నలు :

అ) రచయితకు సాహిత్య బీజాలు ఎప్పుడు పడ్డాయి ?

ఆ) రచయిత బాల్య మిత్రులు ఎవరు ?

ఇ) ఏ పత్రికలు చదివి రచనలు చేశామని రచయిత చెప్పుకొచ్చారు ?

ఈ) గద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

3) రామాయణం నుండి ఇచ్చిన కింది వాక్యాలు ఏయే కాండలకు చెందినవో వాక్యరూపంలో రాయండి. **(8 మార్కులు)**

అ) రామ లక్ష్మణ సహితుడయి విశ్వామిత్రుడు సిద్ధాశ్రమాన్ని చేరుకున్నాడు.

ఆ) ఆకాశంలోనే నిలిచి శ్రీరాముణ్ణి శరణుకోరాడు విభీషణుడు.



Downloaded From Parikshafal.com

Downloaded From Parikshafal.com

ఇ) ఒకవైపు మారీచుని మాటలు, మరోవైపు శూర్పణఖ పలుకులు లంకేశుని మనసును కుదిపేశాయి.

ఈ) మరునాడు శ్రీరాముని ఆదేశం మేరకు గుహుడు నావను సిద్ధం చేశాడు.

4) **కింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(8 మార్కులు)**

మదర్‌థెరిసా మిషనరీస్ ఆఫ్ ఛారిటీని స్థాపించారు. ఇది మొదట కలకత్తాలోని మురికివాడలలో పేదవారికి సేవ చేయడానికి అంకితం చేయబడింది. దశాబ్దాలుగా విస్తరిస్తూ 2012 నాటికి 133 దేశాలకు ఈ సంఘ కార్యకలాపాలు పెరిగాయి. మరణిస్తున్న వారి గృహాలను నిర్వహించడంతో పాటు, డిస్పెన్సరీలు, మొబైల్ క్లినిక్‌లు, అనాథాశ్రమాలు, పాఠశాలలు ఏర్పాటు చేశారు. "నిర్మల్ హృదయ్ సేవా సదనం" కుష్ఠు రోగులకు ఆశ్రయంగా ఏర్పాటు చేశారు.

**ప్రశ్నలు :**

అ) ఛారిటీని స్థాపించింది ఎవరు ?

ఆ) నిర్మల్ హృదయ్ సేవా సదనం ఎవరి కోసం ఏర్పాటు చేశారు ?

ఇ) 2012 నాటికి ఎన్ని దేశాల్లో సేవలు విస్తరించాయి ?

ఈ) గద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

## విభాగము – II

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత.** **(36 మార్కులు)**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానం రాయండి.** **(3×4=12 మార్కులు)**

5) "యుద్ధ విజేత" పాఠ్యభాగ కవిని గురించి రాయండి.

6) "నాటకం" ప్రక్రియ గురించి రాయండి.

7) "హనుమంతుడు" పాత్ర స్వభావాన్ని రాయండి.



P.T.O.

Downloaded From Parikshafal.com

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(3×8=24 మార్కులు)**

8) "ప్రకృతి సందేశం" పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటలలో రాయండి. **(8 మార్కులు)**

(లేదా)

ఆంగ్లేయుల నిరంకుశత్వ పాలనలో భారతీయుల పరిస్థితిని మీ సొంతమాటల్లో రాయండి.

9) సీతారాముల కళ్యాణాన్ని వివరించండి. **(8 మార్కులు)**

(లేదా)

శ్రీరామ, సుగ్రీవుల మైత్రి ఎలా ఏర్పడింది ?

10) కష్టాలకు కుంగిపోకుండా, ధైర్యంగా మెలగాలని తెలియజేస్తూ, మీ మిత్రునికి లేఖ రాయండి. **(8 మార్కులు)**

(లేదా)

మీరు మీ పాఠశాలకు నాయకులైతే ఏయే కార్యక్రమాలను ఏ విధంగా నిర్వహిస్తారో తెలియజేస్తూ "వ్యాసం" రాయండి.

## విభాగము – III

**III. భాషాంశాలు.** **(32 మార్కులు)**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(9×2=18 మార్కులు)**

11) సుదతీ నూతన మదనా !
మదనాగ తురంగ పూర్ణమణిమయ సదనా !
పై పద్య పాదాలలోని అలంకారాన్ని గుర్తించి వాక్యరూపంలో రాయండి. **(2 మార్కులు)**

12) 'నీతిం దాన తలంచి చేయఁ బని గానీ కాక పోనీ బల'. **(2 మార్కులు)**
(గురులఘువులు గుర్తించి గణవిభజన చేసి పద్యం పేరు రాయండి)

13) అ) తెలివికి సానపట్టు సాధనాలు పుస్తకాలు. **(1 మార్కు)**
గీతగీచిన పదానికి సరైన అర్థం రాయండి.



Downloaded From Parikshafal.com

*Downloaded From Parikshafal.com*